

# GVMC e-Newsletter

*A Monthly e - News letter of Greater Visakhapatnam Municipal Corporation*

*- October 2016*


## సంక్షేమ – అభివృద్ధి కార్యక్రమాల అమలు ప్రభుత్వ లక్ష్యం

### – రాష్ట్ర మానవ వనరులు, విద్యాశాఖామాత్యులు గంటా శ్రీనివాసరావు

- **ఎండాడ 6వ వార్డులో రూ.2.03 కోట్ల కార్యక్రమాల శంకుస్థాపన**
- **రెండేళ్లలో రూ.20 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు**
- **మధురవాడ – భీమిలి, ఎండాడల అభివృద్ధికి ప్రణాళికలు**
- **ఐ.టీ., పర్యాటక, సినిమా రంగాల అభివృద్ధికి విస్తృత అవకాశాలు**

సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంగా రాష్ట్ర మానవ వనరులు, విద్యాశాఖామాత్యులు గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. జోన్-1 ఎండాడలోని 6వ వార్డులో వివిధ అభివృద్ధి కార్యక్రమములను రూ.2.03 కోట్ల పనులను శుక్రవారం ఆయన శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండేళ్లలో సుమారు రూ. 20 కోట్లు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించినట్లు వెల్లడించారు. మధురవాడ, భీమిలి, ఎండాడ, రుషికొండల అభివృద్ధి, విశాఖ – భీమిలి బీచ్ రోడ్డును ఆరు లైన్ల రహదారిగా రూపొందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పర్యాటక, సినిమా రంగాల అభివృద్ధికి పుష్కలంగా అవకాశాలున్నట్లు పేర్కొన్నారు. దేశంలోనే ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం విశాఖగా వెల్లడించారు. జివిఎంసి పరిధిలో పింఛన్ల నిమిత్తం రూ.10 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.

తాజాగా 14850 కొత్త పింఛన్లు జివిఎంసి పరిధిలో మంజూరయ్యాయని, ఇందుకోసం రూ.1.87 కోట్లు వ్యయమవుతున్నట్లు పేర్కొన్నారు.

జి.వి.ఎం.సి. కమిషనర్ హరినారాయణన్ మాట్లాడుతూ ఎండాడ, మధురవాడలు నూతనంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలని భవిష్యత్తులో నూతన విభాగం అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. రూ.40కోట్లు పనులు మంజూరు కాగా రూ.20కోట్లు పనులు పూర్తి అయినట్లు పేర్కొన్నారు. కోర్ సిటీ పద్ధతిలో అన్నిరకాల మౌళిక సదుపాయాలు కల్పించడానికి డిపిఆర్‌లు రూపొందిస్తున్నట్లు వివరించారు.

కార్యక్రమానికి జోనల్ కమిషనర్ స్వాగతం పలికారు. జన్మభూమి కమిటీలు సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# **ఓడిఎఫ్ సిటీగా విశాఖనగరం ప్రకటన**

- జిల్లా కలెక్టర్, జివియంసి ప్రత్యేకఅధికారి ప్రవీణ్‌కుమార్

- ఓడిఎఫ్ సిటీగా విశాఖనగరం ప్రకటన తీర్మాణం,
- అక్టోబరు 15 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదులు సూచనలకు అవకాశం
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ గెజిట్ ప్రకటనలతో అమలులోకి
- 2017 డిశంబరు నాటికి "స్వచ్ఛ విశాఖ జిల్లా"లక్ష్యం
- రెండేళ్ళ స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాల ప్రగతినివేదిక
- అందరు ప్రజల సహకారంతోనే సాధ్యపడింది.
- స్వచ్ఛ భారత్ కార్యక్రమాలలో ఉత్తమ సేవలకు 300 మందికి ప్రశంసా పత్రాలు

స్వచ్ఛ భారత్ మిషన్ ద్వితీయ వార్షికోత్సవం మరియు గాంధీజయంతి సందర్భంగా విశాఖ నగరాన్ని ఓడిఎఫ్ (ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ) నగరంగా ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జివియంసి ప్రత్యేకాధికారి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని వై.వి.యస మూర్తి ఆడిటోరియంలో గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం ఆయిన ముఖ్యఅతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖ నగరాన్ని ఓడిఎఫ్‌సిటీగా ప్రకటించిన తీర్మానాన్ని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌కు పంపించడం జరిగిందని గెజిట్ పబ్లికేషన్ ఆయన వెంటనే ఓడిఎఫ్ సిటీగా విశాఖనగరం చేరుతుందని వెల్లడించారు. ఓడిఎఫ్ సిటీగా ప్రకటించడం గురించి ఎవరైనా అభ్యంతరాలు, ఫిర్యాదులు, సూచనలు తెలియజేయడానికి అక్టోబరు 15 వ తేదీలోగా తెలపాలని కోరారు. 12000 కు పైగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి రాష్ట్రంలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో విశాఖనగరం ప్రథమస్థానంలో ఉందని, ఇందుకు నిర్వహించిన ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది జోనల్ కమిషనర్లు అభినందనీయులని కలెక్టర్ ప్రశంసించారు.

రెండేళ్ళలో 600 స్లమ్స్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని, మరో 250 స్లమ్స్ ను అభివృద్ధి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. 276 ప్రజా మరుగుదొడ్లు, 66 కమ్యూనిటీ టాయిలెట్స్, పి.పి.పి పద్ధతిలో 7 మరుగుదొడ్లు నిర్మించినట్లు వివరించారు. ఓడిఎఫ్ కమిటీలు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ఫ్లయింగ్ టోల్ ఫ్రీనెంబరుకు ఓడిఎఫ్‌కు సంబంధించిన సూచనలు చేయవచ్చునని పేర్కొన్నారు. 2017 డిశంబరు నాటికి విశాఖ జిల్లాను స్వచ్ఛ జిల్లాగా రూపొందించడం లక్ష్యంగా వెల్లడించారు.

అందరు ప్రజా ప్రతినిధులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, పారిశుధ్య కార్మికులు, యస్.ఎల్.ఎఫ్‌లు, రెసిడెన్షియల్ సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, స్వచ్ఛ భారత్ మిషన్ అంబాసిడర్లు సమిష్ట కృషితోనే స్వచ్ఛ విశాఖ సాధ్యపడినట్లు పేర్కొంటూ వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## జి.వి.యం.సికి మూడు విభాగాలలో ఉత్తమ అవార్డులు

- కమిషనర్ హరినారాయణన్

- ఉత్తమనగరం, ఉత్తమ పర్యాటక ప్రాంతం, ఉత్తమ ప్రజామరుగుదొడ్డి
- అవార్డుల సాధనకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు
- గత కమిషనర్, అధికారులు, సిబ్బంది కృషి శ్లాఘనీయం
- ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధనకు కృషి చేద్దాం

జివియంసికి స్వచ్ఛ భారత్-స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యం స్వచ్ఛ భారత్ మిషన్ ద్వితీయ వార్షికోత్సవాల సందర్భమగా మూడు విభాగాలలో అవార్డులకు ఎంపికైనట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. విశాఖపట్నం ఉత్తమ నగరంగా, ఆర్.కె.బీచ్ ఉత్తమ పర్యాటక ప్రాంతంగా, ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద లోటస్ సంస్థ నిర్మించిన ప్రజా మరుగుదొడ్డి ఎంపికైనట్లు వివరించారు. అవార్డుల సాధనలో నాటి కమిషనర్, ప్రస్తుత ప్రత్యేకాధికారి చొరవ, కృషికి నిదర్శనంగా పేర్కొన్నారు. అవార్డుల సాధనకు కృషి చేసిన అందరు అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాల సాధనకు కలసి పనిచేయాలని హితవు పలికారు.



***Swatch Bharat Mission Activities***

## స్వచ్ఛ నగరంగా విశాఖను తీర్చిదిద్దండి

- కాలువలను పరిశుభ్రంగా ఉంచండి
- రోడ్లపై చిత్తు కాగితం కూడా లేకుండా చూడండి
- ఆక్రమణలు లేకుండా చూడాలి
- ఖాళీస్థలాలలో చెత్తను క్లియర్ చేయండి
- పరిశుభ్రతకు భంగం కలిగిస్తే జరిమాన విధించండి
- అంకితభావంతో పనిచేసి - ఓడిఎఫ్ సిటీగా ప్రకటించండి

· స్వచ్ఛ నగరంగా విశాఖను తీర్చిదిద్దాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా సోమవారం 15వ వార్డులో విస్తృతంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంపత్ వినాయక రోడ్‌లో ఖాళీగా, నిరుపయోగంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని ఆదేశించారు. ఆశీల్‌మెట్ట జంక్షన్, అశోకనగర్, శ్రీనగర్, రాజేంద్రనగర్, శ్రీనగర్ కాయగూరల మార్కెట్ ప్రాంతాలలో పర్యటించారు. కాలువలలో చెత్తను వేయటం వలన మురుగునీరు రోడ్లపైకి ప్రవహిస్తోందని , చెత్తను డంపర్ బిన్లలో కాకుండా రహదారి పై నిలువ చేయడం వలన పారిశుధ్య లోపం కన్పిస్తోందని అభిప్రాయపడ్డారు. సక్రమంగా డ్రెయిన్లను క్లియర్ చేయడం, అవసరమైన చోట డంపర్ బిన్లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. షాపుల ప్రక్కన చెత్తను శుభ్రపరచకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ జరిమాన విధించాలని ఆదేశించారు. కొన్ని షాపులు రోడ్ మార్జిన్ దాటి నిర్వహిస్తున్నందున రోడ్ మార్జిన్ దాటకుండా షాపులను నిర్వహించుకోనేలా చూడాలని ఆదేశించారు.

రోడ్లపై చిత్తు కాగితం లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. రోడ్లపై ఆక్రమణలు లేకుండా నిర్వహించాలని పట్టణ ప్రణాళిక ఏసిపి వెంకటేశ్వరరావును ఆదేశించారు.

ఖాళీ స్థలాలలో చెత్త, పిచ్చి మొక్కల వలన ప్రజారోగ్యంనకు భంగం కలిగే అవకాశమున్నందున వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్థల యజమానులను ఆదేశించాలని, లేకుంటే జివియంసి తొలగించి అయిన ఖర్చును యజమానుల నుండి వసూలు చేయాలని పేర్కొన్నారు.

అక్టోబరు 20 నాటికి ఓడిఎఫ్ సిటీగా ప్రకటించనున్నందున అంకిత భావంతో పనిచేసి ఓడిఎఫ్ సిటీగా రూపొందించడంలో భాగస్వాములు కావాలని ఆదేశించారు.

అందరు జోనల్ కమిషనర్లు, ఏ.యం.ఓ.హెచ్ ప్రజారోగ్య సిబ్బంది చొరవ చూపాలని కోరారు.















***Honourable CM Vist on 20.10.2016 On the Oath Of Swatch Bharath***




***Retirement Function of Chief City Planner***

Please Send Us Your Valuable Feedback to itadmn.gvmc@gov.in